ప్రజాశక్తి
సోమవారం 07 అక్టోబర్ 2024
5
కర్నూలు

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

- ఆన్‌లైన్ పోర్టల్‌లో కూడా బుకింగ్
- రూ.320 ఛార్జీ మాత్రమే వసూలు
- కలెక్టర్ పి.రంజిత్‌బాష

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీలో భాగంగా ఇసుక తవ్వకానికి , ఇతర చార్జీల కింద రూ.320లు మాత్రమే చార్జీలు ప్రజల నుండి వసూలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష వెల్లడించారు. అంతకుమించి ఎక్కువ కూడా ఎక్కడ వసూలు చేయడం లేదని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ భవనంలో జిల్లా ఎస్పి బిందు మాధవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఐదు ఇసుక రేసుక పాయింట్లు నుండి రోజువారీగా ఇసుక బుకింగ్ చేసుకున్న వారికి ఈ పాయింట్ల నుండి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో1.73 లక్షల టన్నుల్లో ఇసుక లభ్యత ఉందన్నారు. రోజువారీగా 6000 టన్నులకు పైగానే ఇసుకను సరఫరా చేస్తున్నామన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పంచలింగాల నాగులదిన్నె ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎక్కడైనా ప్రజలు వాగులు, వంకలు ప్రాంతాల్లో ఇసుకను సొంతవాహనాల ద్వారా తవ్వకాలను చేపట్టేందుకు పంచాయతీ కార్యదర్శి ద్వారా అనుమతి పొందాలన్నారు. ప్రజలు నేరుగా ఆన్‌లైన్ బుకింగ్‌లోకి వెళ్లి ఇసుకను బుకింగ్ చేసుకోవచ్చున్నారు. ఇసుక రవాణాకు గాను రాష్ట్రస్థాయి అధికారుల సూచనలు మేరకే రేట్లు కూడా ఖరారు చేస్తామన్నారు. అంతకుమించి ఒక పైసా కూడా వసూలు చేసేది లేదన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇసుక సరఫరా చేస్తున్న వాహనాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామన్నారు. మండల స్థాయిలో ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా జిల్లా టోల్‌ఫ్రీ నెంబర్18004256042 కు నేరుగా ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. దేవరగట్టు బన్నీ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని గ్రామస్తులను కోరామన్నారను. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. దేవరగట్టు బన్నీ ఉత్సవాలకు అత్యధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందిని నియమించి పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు.

జోగులాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామికి

కలెక్టర్ పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ క్షేత్రంలో జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం పట్టువస్త్రాలను సమర్పించారు. కలెక్టర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమలను సమర్పించారు. కలెక్టర్ వెంటఆలయ ఛైర్మన్ కొంకల నాగేశ్వర రెడ్డి, కర్నూలు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి.సుధాకర్‌రెడ్డి, అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఇఒ పురేంద్రకుమార్ ఉన్నారు.

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న కలెక్టర్ రంజిత్ బాష

మద్యంషాపుల

కొలువులు మాయం

• మద్యం కొత్త పాలసీతో 954 మంది జీవితాలు ప్రశ్నార్థకం • భరోసాపై కూటమి ప్రభుత్వ మీనమేషాలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానంతో మద్యం షాపుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కొలువులకు ముప్పు తెచ్చి పెట్టింది. ఈ నేపథ్యంలో కర్నూలు ఉమ్మడి జిల్లాలో దాదాపు 954 మంది ఉద్యోగుల కొలువులకు ఈ విధానం ఎసరు పెడుతోందన్న ఆందోళన ఆ ఉద్యోగుల్లో నెలకొంది. వారి కుటుంబాలు రోడ్డున పడనున్నాయి. వివరాల్లోకి వెళితే గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వమే నేరుగా మద్యం షాపులను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 96 మద్యం షాపులను, నంద్యాల జిల్లాలో 79 మద్యం షాపులను ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణ కోసం ఒక్కో షాపు పరిధిలో పట్టణ ప్రాంతంలో ఒక సూపర్వైజర్, ముగ్గురు సేల్స్‌మెన్లు, ఒక వాచ్మెన్ చొప్పున, మండల స్థాయిలో ఒక సూపర్వైజర్, ఇద్దరు సేల్స్‌మెన్లు, ఒక వాచ్మెన్ చొప్పున ఉద్యోగులను అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన అబ్కారి శాఖ నియమించింది. నెలసరి వేతనంగా సూపర్వైజర్లకు రూ.19,000, సేల్స్ మేన్లకు రూ.16,500, వాచ్మెన్‌లకు రూ.12000 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తూ వస్తుంది.

ఉద్యోగ భద్రతపై భరోసా కరువు

గత ప్రభుత్వం వారిని 2019లో ఏజెన్సీ కింద అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా నియమించింది. ఐదేళ్లగా కాలపరిమితిని విధించింది. సెప్టెంబర్ 30 అర్ధరాత్రితో ఈ ఉద్యోగ కాలపరిమితి ముగిసింది. కాలపరిమితి ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్న ఆశలను పెంచుకున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీవారి నమ్మకానికి బలాన్ని చేకూర్చింది. కాగా ప్రభుత్వం నూతన మద్యం పాలసీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసి ప్రైవేటు మద్యం షాపులకు టెండర్లను ఆహ్వానించడంతో వీరి ఆశలపై నీళ్ళ పోసినట్లయింది. దీంతో మద్యం షాపుల్లో పనిచేసే ఉద్యోగుల్లో ఆందోళన తలెత్తింది. ఉద్యోగ భద్రత కరువవడంతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంతో చర్చిస్తున్నప్పటికీ వారి ఉద్యోగ భద్రత పై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వడం లేదు. పలుమార్లు ఈ చర్చను ఉన్నతాధికారులు సైతం వాయిదా వేస్తూ వస్తున్నారు. మద్యం నూతన పాలసీలో సంబంధించి టెండర్ల ప్రక్రియ ఖరారు తేదీ దగ్గర పడుతుండడంతో ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈనెల 9న టెండర్ల ప్రక్రియ ఆఖరి తేదీ కావడంతో ఈలోపే ప్రభుత్వం తమ పట్ల సానుకూల నిర్ణయాన్ని తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఉద్యోగం భరోసా కల్పించాలి

-బి జతిన్ చంద్రారెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎపి ఎస్‌పి సిఎల్

సూపర్‌వైజర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రభుత్వం నూతన మద్యం పాలసీకి తాము వ్యతిరేకం కాదు. నూతన పాలసీ కారణంగా 950 మంది ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడనున్నాయి. ప్రభుత్వం పునరాలోచించి ఏదో ఒక ప్రభుత్వ శాఖలో ఉద్యోగం అవకాశం కల్పించాలి.

ఉద్యోగులను కొనసాగించాలి



-వై నగేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

ప్రభుత్వ మద్యంషాపుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఉద్యోగాల్లో కొనసాగించాలి. నియామక ప్రక్రియన వారిని నియమించారు. అనుభవం ఉన్న వారిని కొత్త మద్యం పాలసీలోనూ కొనసాగించాలి. లేదంటే ఆందోళనకు పూనుకుంటాం.

ఉద్యోగ భద్రత అంశం మా పరిధిలో లేదు

-శ్రీధర్ బాబు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే ఉద్యోగుల భద్రత అంశం మా పరిధిలో లేదు. ప్రస్తుతం వారు షాపుల్లో విధులకు హాజరవుతున్నారు.

నూతన మద్యం పాలసీ అమలుపై దృష్టి

- మద్యం షాపుల కేటాయింపులు తక్షణ లక్ష్యం
- ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు
- 9 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ప్రజాశక్తితో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ పోతుల శ్రీదేవి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

'ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ అమలుపై ప్రస్తుతం దృష్టిని సారించాం. మద్యంషాపుల కేటాయింపే తక్షణ కర్తవ్యం. ఒక వ్యక్తి ఎన్నిషాపులకైనా దరఖాస్తు చేసుకోచ్చు. ఒకే షాపునకు ఎన్ని దరఖాస్తులయినా పంపవచ్చు. ప్రతి దరఖాస్తుకు రూ.2 లక్షలు చెల్లించాలి. షాపుల ఏర్పాటుకు ఉన్న షరతులను తప్పక పాటించాలి. ఈనెల 9వరకు దరఖాస్తులను స్వీకరిస్తాం.' అని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ పోతుల శ్రీదేవి అన్నారు. ఇటీవల ఆమె డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజాశక్తితో ముఖాముఖిలో మాట్లాడారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం...

నూతన మద్యం పాలసీలో తీసుకుంటున్న చర్యలు ఏమిటీ?

డిసి: జిల్లాలో నూతన మద్యం పాలసీని అమలు చేయడానికి వేగంగా చర్యలు చేపడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే గజిట్‌ను విడుదల చేసి నూతన ప్రయివేటు మద్యం షాపుల టెండర్ల దరఖాస్తుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 1 నుంచి 9 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం.

దరఖాస్తుల స్వీకరణ ఏ ఏ పద్ధతిలో కొనసాగుతోంది?

డిసి: మద్యం షాపుల దరఖాస్తుదారుల కోసం ప్రభుత్వం స్నేహపూరిత విధానాన్ని అమలుపరుస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్, ఆఫ్ లైను, హైబ్రిడ్ పద్ధతుల్లో ఈ దరఖాస్తు విధానాన్ని తమ శాఖ అందుబాటులోకి తెచ్చింది. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుదారుని అతి సాధారణ వివరాలను పోర్టల్‌లోని అప్లికేషన్‌లో పొందుపరిచి రిజిస్టర్ చేసుకోవాలి. ఆఫ్‌లైన్ విధానంలో ఎక్సైజ్‌శాఖ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. అక్కడ బ్యాంకు అధికారులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, అబ్కారి శాఖ అధికారులు అందుబాటులో ఉంటారు. నేరుగా కలిసి వివరాలు చెప్పి దరఖాస్తు చేసుకోవచ్చు. హైబ్రిడ్ విధానంలో బ్యాంకులో డిడిని తీసుకొని అబ్కారి శాఖ అధికారులను కలిస్తే వారే నేరుగా దరఖాస్తు చేస్తారు.

జిల్లాలో పాత పాలసీ ప్రకారం ఎన్ని మద్యం షాపులు ఉన్నాయి. ప్రస్తుతం ఎన్ని షాపులు రానున్నాయి.?

డిసి: ఇప్పటివరకు పాత పాలసీ విధానంలో కర్నూలు జిల్లాలో 83 మద్యం షాపులు నంద్యాల జిల్లాలో 93 మద్యం షాపులు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం నూతన మద్యం పాలసీ నోటిఫికేషన్‌లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 204 మద్యం షాపులకు అనుమతిస్తున్నాం. అందులో కర్నూలు జిల్లాలో 99, నంద్యాల జిల్లా పరిధిలో 105 మద్యం షాపులకు టెండర్లు ఆహ్వానించాం. రెండు జిల్లాల్లోనూ ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ షాపుల సంఖ్యను కేటాయించాం. ఇదివరకే గత ఐదేళ్లలో నిర్వహించిన మద్యం అమ్మకాలను ప్రత్యేక అధ్యయన కమిటీ సర్వే నిర్వహించింది. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

దరఖాస్తుదారుడికి అప్లికేషన్ విషయంలో ఏవైనా నిబంధనలు ఉన్నాయా?

డిసి: దరఖాస్తు దారుడు ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక దరఖాస్తుదారుడు ఒకే దరఖాస్తు ఒకే షాపుకు దరఖాస్తు చేసుకోవాలని నిబంధన ఏమీ లేదు. ఒకే షాపుకు ఎన్ని దరఖాస్తులైనా నమోదు చేసుకోవచ్చు, ఎన్ని షాపులకైనా నమోదు చేసుకోవచ్చు. కేవలం దరఖాస్తు దారడే టెండర్‌లో పాల్గొనాల్సిన అవసరం లేదు. వారి తరపున ఎవరినైనా ప్రతినిధిగా నమోదు చేసుకోవచ్చు. ఆ ప్రతినిధి టెండరులో పాల్గొనే వెసులుబాటును ఈ విధానంలో కల్పించాం. ఒక్క దరఖాస్తుకు రూ. రెండు లక్షలు ఫీజుగా చెల్లించాలి. ఎన్ని దరఖాస్తులు వేస్తే అన్ని రూ.2 లక్షల చొప్పున ఫీజు చెల్లించాలి. ఆ ఫీజు ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తుదారునికి తిరిగి చెల్లించబడదు.

ప్రస్తుతం ప్రకటించిన ఈ టెండర్ నోటిఫికేషనే చివరిదా?

డిసి: ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ నోటిఫికేషన్ మాత్రమే కాదు మరో రెండు నోటిఫికేషన్లను సైతం ప్రభుత్వం విడుదల చేయనుంది. అందులో ప్రీమియం షాపుల నోటిఫికేషన్‌తో పాటు గీత కార్మికుల షాపుల నోటిఫికేషన్ కూడా వేర్వేరుగా ప్రభుత్వం విడుదల చేయనుంది.

మద్యం షాపుల ఏర్పాట్లులో అనుసరించాల్సిన నిబంధనలు ఏమైనా ఉన్నాయా?

డిసి: మద్యం షాపులను దక్కించుకున్న వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవల్సి ఉంటుంది. మద్యం టెండర్ దక్కించుకున్న వారు వారికి అనుమతించిన నియోజకవర్గ మండల స్థాయి పరిధిలలో ఎక్కడైనా మద్యం షాపును ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. పాఠశాల, దేవాలయాలు, చర్చి, మసీదుల సమీపంలో ఎట్టి పరిస్థితుల్లో మద్యం షాపులను ఏర్పాటు చేయరాదు. అంతేకాకుండా నేషనల్ హైవేలకు 100 మీటర్ల పరిధిలోపల కూడా మద్యం షాపులను ఏర్పాటు చేయరాదు.

అక్రమమద్యం, నాటుసార తయారీపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డిసి: నాటుసార తయారీ రవాణాను గుర్తించి నివారణకు చర్యలు తీసుకుంటాం. పరివర్తన నవోదయం 2.0 కార్యక్రమాల ద్వారా బెల్లం విక్రయ దారులకు అవగాహన కల్పించి తదుపరి చర్యలకు పూనుకుంటాం. తద్వారా నాటు సారా తయారీ రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది.

మీ ఉద్యోగ ప్రస్థానం ఎక్కడినుండి మొదలైంది?.

డిసి: మాది మన్యం జిల్లా పార్వతీపురం. విద్యాభ్యాసం విశాఖపట్నంలో సాగింది. నా మొదటి నియామకం ఎఇఎస్‌గా మెహబూబ్‌నగర్‌లో 2008లో ప్రారంభమైంది. 2013లో ఇఎస్‌గా పదోన్నతిపై అమలాపురానికి బదిలీ అయ్యాను. 2018లో ఎసిడిగా కాకినాడకు బదిలీపై వెళ్లాను. 2023లో డిసిగా పదోన్నతి పొంది స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ క్రైమ్ విభాగంలో ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వర్తించాను. ప్రస్తుతం అక్కడినుండి కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా వచ్చాను.

30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సి అమలు ఆలస్యం అవుతున్నందున 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే చెల్లించాలని ఎస్‌టియు అధ్యక్షుడు ఎస్.గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సలాం ఖాన్ ఎస్‌టియు భవనంలో గోవింద నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి మాట్లాడుతూ ప్రాథమిక విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసే జీవో నెం.117ను రద్దు చేయాలన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షా పత్రంలో మార్పులు తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దుచేసి ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పాత పద్ధతిలో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు దేవదాసు, శేఖర్ ,మూర్తిజావలి, హుస్సేన్‌మియా, నారాయణ సుబ్బరాయుడు,ఎల్ల నాగరాజు పాల్గొన్నారు.

టెట్ కు 256 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఆదివారం జరిగిన టెట్ పరీక్షకు మొత్తం 2435 మంది అభ్యర్థులు హాజరు కాగా 256 మంది అభ్యర్థులు గైరహాజరయ్యారు. టెట్ పరీక్ష నిబంధనల ప్రకారం నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

అక్షయ హీరో షోరూంలో దసరా, దీపావళి బంపర్ ఆఫర్స్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రతి ఒక్కరు దసరా శుభముహూర్తాన కొత్త వాహనాన్ని కొనుగోలు చేసుకోవాలని కోరుకుంటారు. అలాంటి వారికి మంచి శుభవార్తను అందిస్తూ అక్షయ హీరో 2.1 షోరూం అద్భుతమైన ఆఫర్లు , ఆకర్షనీయమైన డిస్కౌంట్లతో ప్రజల ముందుకు వచ్చిందని యజమాని ప్రకటించారు. హీరో ప్రీమియం బైక్ కొనుగోలుపై క్యాష్ డిస్కౌంట్ రూ.20 వేల వరకు ఉంటుంది. అతి తక్కువ డౌన్ పేమెంట్ కేవలం రూ.9999 బైక్ ని సొంతం చేసుకోవచ్చు. పాత టూ వీలర్ ఏ కంపెనీ అయినా ఎక్స్చేంజ్ చేస్తారు. ప్రతి స్కూటి కొనుగోలు పై రూ.పదివేల వరకు క్యాష్ డిస్కౌంట్ పొందవచ్చు. కేవలం రూ.499 అతి తక్కువ డౌన్ పేమెంట్‌కు స్కూటీని పొందవచ్చు. ప్రతి స్కూటీ కొనుగోలుపై ఫుల్ ట్యాంక్ పెట్రోల్ , హెల్మెట్ ఉచితంగా ఇస్తుంది. ఇలాంటి మరెన్నో ఆఫర్ల కోసం అక్షయ హీరో షోరూంకు వెళ్లాల్సిందే.

రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలు ప్రారంభం

బాలయోగి స్టేడియం అభివృద్ధికి కృషి
ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి -సి బెళగల్

రాష్ట్రస్థాయి 7వ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ క్రీడాపోటీలను కర్నూలు జిల్లా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సి.బెళగల్ బాలయోగి గురుకుల స్టేడియంలో ఆదివారం ప్రారంభించారు. ముందుగా గ్రీష్మ అనే విద్యార్థినితో భరత నాట్యం చేయించి జాతీయ జెండా, క్రీడా పతాకములను ఎగురవేశారు. ఆదివారం, సోమవారం జరిగే ఈ షూటింగ్ బాల్ పోటీకి 12 జిల్లాల నుండి 16 బాలికలు బృందం, 18 బాలుర బృందం పాల్గొన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ సి.బెళగల్ బాలయోగి అవుట్ డోర్, ఇన్ డోర్ స్టేడియాన్ని సకల సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను కోడుమూరు నియోజకవర్గం సి బెళగల్ మండల కేంద్రంలో నిర్వహించడం గర్వపడుతున్నామని ఎమ్మెల్యే దస్తగిరి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిఒ సునీత, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బివి రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురాముడు, రాష్ట్ర కోశాధికారి విజయ్, జిల్లా క్రీడా సాధికార అధికారి భూపతిరావు, సి బెళగల్ గురుకుల ప్రిన్సిపల్ బలరాం, ఫిజికల్ డైరెక్టర్ రాఘవేంద్ర, సి.బెళగల్ మండలం టిడిపి నాయకులు చిన్నతిమ్మప్ప, చంద్రశేఖర్, అమర్, సోమునాథ్‌గౌడ్, బీమన్న, ధనుంజయ, సి బెళగల్ గురుకుల పాఠశాల ఛైర్మన్ రాజాల రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బాలయోగి స్టేడియలో షూటింగ్ బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తిగిరి, డిసిఒ సునీత

రాయలసీమ సాహిత్యంలో అరుదైన గ్రంథం 'రవ్వలసడి'

రచయిత్రి డాక్టర్ సుభాషిణి

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

రాయలసీమ సాహిత్యంలో అధునిక కవిత్వ నడకలను చెబుతూ పరిశోధనాత్మకంగా సాగిన అరుదైన గ్రంథం రవ్వలసడి అని రచయిత్రి డాక్టర్ కె.సుభాషిణి అన్నారు. కర్నూలు లలితకళాసమితిలో ఆదివారం ఉదయం కవిసమ్మేళనం సాహిత్య వేదిక అధ్వర్యంలో ప్రముఖ కవి జి.వెంకటకృష్ణ రాసిన రవ్వలసడి పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. కవిత్వంలో లోతైన విషయాలు చర్చించారని, అయితే ఆధునిక కవిత్వంలో గొప్పకవిత్వం సృష్టించిన వెంకటకృష్ణ కవిత్వ పరిచయం లేకపోవడం వెలితిగా భావిస్తున్నానన్నారు. ఈ గ్రంథం పరిశోధకులకు అరుదైనదని, ఇది అకాడమిక్ గా ఎంతగానో ఉపయోగపడ్తుందన్నారు. సభాధ్యక్షత వహించిన సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ పంజాబి కవి చెప్పినట్లు మనమేం గాజు గ్లాసులమా కిందపడితే పగిలిపోడానికి..మనకు మనం పునర్నిర్మించుకోవలసిన వాళ్ళమని చరిత్ర గమనంలో పొందుతున్న రాజకీయ చైతన్యంతో కవులమైనవాళ్ళమని అలాంటి కవుల గూర్చి ఈ గ్రంథంలో ఉండటం విశేషమన్నారు. రాయలసీమ ఆధునిక కవిత్వ పరిచయం పేరుతో వెంకటకృష్ణ తీసుకొచ్చిన ఈ రవ్వలసడి రాయలసీమ సాహిత్య ఉద్యమ నేపథ్యాన్ని, వర్తమాన రాయలసీమ సాహిత్యస్థితిని విశదీకరిస్తుందన్నారు. పుస్తక సమీక్షులుగా హాజరైన కవి, పరిశోధకలు డాక్టర్ అంకె శ్రీనివాస్ మాట్లాడుతూ 45 వ్యాసాలు, 275 పుటల ఈ గ్రంథం అయినప్పటికీ ఇది సమగ్రమూ అని చెప్పడానికి సాహసించడం లేదని, పరిధి పరిమితి, తనకున్న సమయంలో చర్చించిన సంగతులే కవిత్వ వ్యాసంగా మొలిచాయన్నారు. 1956 నుండి నేటి వరకు కొంతమేరకు మూల్యాంకనం చేయగలిగారన్నారు. జి.వెంకటకృష్ణ రాసిన వ్యాసాల్లో ఈ కవి సమగ్ర సాహిత్య జీవితాన్ని చెప్పారు. సభకు హాజరైన కవిసమ్మేళనం ప్రచురణకర్త కొత్తపల్లి సురేష్ మాట్లాడుతూ తమ ప్రచురణలు తీసుకొస్తున్న మొదటి గ్రంథమన్నారు. శ్రీనివాసం పేరుతో మరో గ్రంథం రాబోతుందన్నారు. నిరంతరం సాహిత్య కార్యాక్రమాలను విస్తృతపరుస్తామన్నారు. వెంకటకృష్ణ తన స్పందనను తెలుపుతూ ఈ గ్రంథం సమగ్రమూల్యాంకనంగా తాము భావించడం లేదని, మరింత లోతుగా విస్మరించిన సంగతులతో రావాల్సిన అవసరముందన్నారు. సభను సాహితీస్రవంతి జిల్లా ప్రధానకార్యదర్శి ఆవుల చక్రపాణియాదవ్ ప్రారంభించగా చైతన్యగీతాలను కళాకారులు మహమ్మద్ మియా, ఎంపి బసవరాజు ఆలపించారు. సభలో కవులు రచయితలు సాహిత్యాభిమానులు చౌశా, మారుతీ పౌరోహితం, ఇనాయతుల్లా, డి.పార్వతయ్య, ఎవిరెడ్డి, రాంసుబ్బారెడ్డి, సిఐ శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రవ్వలసడి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుభాషిణి, కెంగారమోహన్, వెంకటకృష్ణ

8న ఆశ డే సందర్భంగా నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 8న ఆశడే సందర్భంగా పిహెచ్‌సిలలో భోజన విరామంలో నిరసన తెలియజేయాలని ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జె.నాగేశ్వరరావు, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.శివలక్ష్మి ఆదివారం ఒక సూచించారు. ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చలలో కుదిరిన ఒప్పందాల జీవోలను తక్షణం విడుదల చేయాలన్నారు. ఆశ వర్కర్ల అందరికీ 65 సంవత్సరాల వరకు విధులు నిర్వహించే అవకాశం కల్పించాలని, అర్బన్ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న వారందరిని నివాస ప్రాంతాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఈనెల 8న ఆశా డే సందర్భంగా పిహెచ్‌సిలలో భోజన విరామంలో నిరసన తెలియజేయాలన్నారు. నిరసన అనంతరం పిహెచ్‌సి డాక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించాలని వర్కర్స్‌ను సంఘం జిల్లా నాయకులు కోరారు.

సి బెళగల్ టిడిపి నేత మృతి

ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి- సి బెళగల్ : సి బెళగల్ మండల ప్రముఖ నాయకులు ముడుమాల రాధాకృష్ణరెడ్డి (68) ఆదివారం అకాల మరణం చెందారు. ఆదివారం సుస్తిగా ఉందని కుటుంబికులు అమిలీయో ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు చేస్తున్న క్రమంలో గుండెపోటుకు గురయ్యారని మెరుగైన వైద్యం అందించే లోపు ప్రాణాలు విడిచినట్లు కుటుంబీకులు విలపించారు. గతంలో మండలంలో, జిల్లాలో రాజకీయ నేతగా మండల కన్వీనర్‌గా, మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా రాణించి ప్రజల మన్ననలు పొందారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం చురుగ్గా పని చేసి ఓటు శాతం పెంచారని, ఆయన మృతి టిడిపికి తీరని లోటు అని ప్రముఖులు కెఇ.కృష్ణమూర్తి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. నేడు ముడుమాలలో అంత్యక్రియలు జరగనున్నాయి.

వర్షంతో నీటమునిగిన ఉల్లి

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్

కోడుమూరు మండల పరిధిలో రైతులు అధిక సంఖ్యలో ఉల్లిని సాగు చేస్తున్నారు. ముఖ్యంగా వెంకటగిరి, ప్యాలకుర్తి గ్రామాలలో ఉల్లి పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. పంటలు చేతికి వచ్చిన సమయానికి వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయి. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు పంటనీటమునిగింది. ఉల్లి సాగుకు ఎకరాలకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చు అవుతుంది. ప్రస్తుతం గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉల్లిగడ్డలు కుల్లిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురవడం వలన పంటచేతికి వచ్చేపరిస్థితి లేదు. ప్రస్తుతం గిట్టుబాటు ధర లేక రైతులు పొలంలోనే వదిలేసే పరిస్థితి ఏర్పడింది. ఒక్కోసారి సెంచరీ దాటిన ఉల్లి ధరపై మహిళలు ప్రభుత్వంపై శాపనార్థాలు పెట్టారు. తాజాగా ఉల్లి ధరలు రోజురోజుకీ పతనమవుతున్నాయి. కర్నూలు జిల్లాలో వేల ఎకరాల్లో ఉల్లి సాగుతున్నది. కర్నూలు ఉల్లి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. ఎప్పుడో ఒకసారి గాని మంచి ధర తగ్గదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఎదురుచూస్తున్నారు.

ఆధిపత్య వర్గాల కుట్రల్లో పావులు కావద్దు

- దళితుల ఐక్యతే చైతన్యానికి, మార్పునకు నాంది
- కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవసహాయం, ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆధిపత్య వర్గాల కుట్రల్లో పావులు కావద్దని, దళిత ఐక్యత చైతన్యానికి, మార్పునకు నాంది కావాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవ సహాయం, ఎమ్.డి.ఆనంద్ బాబు తెలిపారు. ఆదివారం మండలంలోని కోటేకల్, కలుగొట్ల గ్రామాల్లో కెవిపిఎస్ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. కోటేకల్‌లో సీనియర్ నాయకులు బాలస్వామి జెండాను ఆవిష్కరించగా, కలుగొట్లలో గ్రామ నాయకులు రాముడు, రామలింగడు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం దేవసహాయం, ఆనంద్‌బాబు, కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తిమ్మప్ప, చిన్నప్ప, ఉపాధ్యక్షులు రాజా రమేష్ మాట్లాడారు. కెవిపిఎస్ ఏర్పడిన నాటి నుంచి సామాజిక తరగతుల ఐక్యత, సమస్యల పరిష్కారం కోసం పని చేస్తోందని తెలిపారు. వ్యవస్థలో ఎన్ని మార్పులు వస్తున్నా, కులాంతరాల్లో ఎలాంటి మార్పూ లేదన్నారు. కులాన్ని అడ్డం పెట్టుకొని దోపిడీ చేసే శక్తులన్నీ ఈ అంతరాలను మరింత పెంచే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. కెవిపిఎస్ నాయకులు రంగన్న, ఈరన్న, నల్లన్న, ఆనంద్, వినోద్, పెద్దయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

రోడ్డు గుంతలమయం

- ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం
- వాహనచోదకులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - ఆస్పరి

ప్రగతికి చిహ్నాలు రహదారులు. రోడ్ల పరిస్థితిని చూస్తే ఆ రాష్ట్ర భవిష్యత్తు చెప్పవచ్చు. అలాంటి రోడ్ల అభివృద్ధి ప్రాధాన్యతను ప్రభుత్వాలు మరిచి పోవడంతో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. అధ్వానమైన రోడ్లతో వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పరి మండలం బిణిగేరి గ్రామంలో మూడు చోట్ల మూడు అడుగుల లోతు గుంతలు పడ్డాయి. రాయచూరు నుంచి బెంగళూరు, చెన్నై వెళ్లే రహదారిలో నిత్యం వందలాది వాహనాలు వెళ తుంటాయి. వర్షాలలో వర్షపు నీరు గుంతల్లో నిలిచి వాహన చోదకులు రోడ్డపై ఉన్న గోతులను గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. 50 మీటర్ల వ్యవధిలో ఉన్న ఈ మూడు గుంతలను దాటి వెళ్లాలంటే జాగ్రత్తగా ఉండాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలకు గురి కావాల్సిందే. రోడ్డుకు పడిన గుంతలను పూడ్చడంలో ఆర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

గుంతలు పడిన రోడ్డు

ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు
- వెంకటేష్, బిణిగేరి గ్రామం

రోడ్డపై పడిన గుంతలను పూడ్చాలని ఆర్అండ్‌బి అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. వాహన చోదకులు, ప్రయాణికులు ఈ రోడ్డ మీద వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళాల్సి వస్తోంది.

రోడ్డకు మరమ్మతులు చేపట్టాలి
- రామాంజనేయులు, సిఐటియు మండల అధ్యక్షులు

బిణిగేరి గ్రామం మీదుగా ఆదోని, పత్తికొండకు వెళ్లాలంటే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు చోట్ల రోడ్డ మోకాళ్ల లోతు గుంతలు పడి వర్షపు నీరు చేరి చెరువును తలపిస్తోంది. ఆర్అండ్‌బి అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి : సిపిఎం

ఆస్పరి : మండలంలోని బిణిగేరి గ్రామంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు హనుమంతు డిమాండ్ చేశారు. ఆదివారం బిణిగేరి గ్రామస్తులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డకు గుంతలు పడి ఆరు నెలలు కావస్తున్నా ఆర్అండ్‌బి అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చలనం లేదని విమర్శించారు. ఈ రహదారి గుండా రోజూ వందలాది వాహనాలు వెళ్తున్నాయని, వాహన చోదకులు, ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. వాహనదారులు కిందపడి గాయాల పాలైన సంఘటనలూ ఉన్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని గుంతలు పడిన రహదారులను బాగు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రోడ్లు బాగు చేసేందుకు దృష్టి సారించ లేక పోతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆర్అండ్‌బి అధికారులు స్పందించి నియోజకవర్గంలోని గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మండల నాయకులు రంగస్వామి, రామాంజనేయులు, శాఖ కార్యదర్శి ఇబ్రహీం, తిప్పన్న, డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు, సూర్యనారాయణ, వీరేష్ పాల్గొన్నారు.

రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

అసలైన నిందితులను అరెస్టు చేసే వరకు
దీక్షను విరమించేది లేదు

- దళిత గోవిందమ్మ - వివిధ ప్రజాసంఘాల మద్దతు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

గ్రామంలో జరిగిన ఘటనలో ముఖ్య ప్రాత్ర పోషించిన అసలైన నిందితులను అరెస్టు చేసే వరకు దీక్షను విరమించే ప్రసక్తే లేదని బాధితురాలు దళిత గోవిందమ్మ పేర్కొన్నారు. ఆదివారం సోమప్ప సర్కిల్‌లో వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతుతో దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. దీక్ష శిబిరాన్ని టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డి, కోసిగి సిఐ మంజునాథ్, మంత్రాలయం సిఐ రామంజులు, పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించారు. దీక్షను విరమించాలని బాధితురాలు గోవిందమ్మను, ప్రజా సంఘాల నాయకులను కోరారు. ఈ సందర్భంగా గోవిందమ్మ మాట్లాడారు. తనను వివస్త్రను చేసి అవమానించిన గ్రామ పెత్తందారులను అరెస్టు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ మంచాల లక్ష్మీనారాయణ, బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్, జిల్లా కార్యదర్శి ప్రసన్న, సమతా సైనిక్ దళ్ నాయకులు రంగయ్య, మాల మహానాడు నాయకులు నరసన్న, నందవరం నరసప్ప, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ మహిళా అధ్యక్షులు కదిరికోట బతుకమ్మ, ఎమ్మిగనూరు జెఎసి నాయకులు పందికొన ఈరన్న మాట్లాడారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గోవిందమ్మకు మద్దతుగా అవసరమైతే 1000 రోజులైనా దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. కలెక్టర్, ఎస్పీ ఘటనపై విచారణ జరిపి నిందితులను రిమాండ్‌కు తరలించి బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు.

దీక్ష చేపడుతున్న గోవిందమ్మ

ప్రమాదాలకు నిలయం..

నందవరం రహదారి...

ప్రజాశక్తి - నందవరం

నందవరం ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. నాగలదిన్నె నుంచి ముగతి వరకు ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. నందవరం గ్రామంలో పోలీసు స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఆయా కార్యాలయాల్లో పని నిమిత్తం రావాలంటే రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డు బురదమయంగా మారి గుంతలపడడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండల అధికారులకు అక్కడ ఉన్న రోడ్డు సమస్య కనిపించడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. ఆదివారం ఇబ్రహీంపురం నుంచి ఆటోడ్రైవర్ పత్తి సంచులను ఆటోలో తీసుకెళ్తుండగా నందవరం పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డులో ఉన్న గుంతలో పడిపోయింది. గుంతలో పడి మరో ఆటో ఇంజిన్ పాడయింది. ముగతి రోడ్డుపై మోకాలి లోతు గుంతపడి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముగతి నుంచి నాగలదిన్నె వరకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు, వాహనదారులు విమర్శిస్తున్నారు. ఆర్అండ్‌బి అధికారులు రోడ్లపై మట్టి వేసి గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

బోల్తా పడిన ఆటో

ఆదమరిస్తే అంతే గతి..!

- శిథిలావస్థకు చేరుకున్న వంతెన
- ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - చిప్పగిరి

కొన్నేళ్ల క్రితం బ్రిడ్జి కావడంతో వంతెన రక్షణ గోడలు శిథిలావస్థకు చేరాయి. రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. మరమ్మతులు చేపట్టడంలో ఆర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేసి వాటి మరమ్మతులకు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

చిప్పగిరి సమీపంలో ఉన్న పెద్ద బ్రిడ్జికిరువైపులా ఉన్న కట్టడి వంతెనలు కూలిపోయినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదు. గత వేసవిలో బ్రిడ్జి దగ్గర కట్టడి వంతెన లేక ద్విచక్ర వాహనదారుడు బ్రిడ్జి కిందికి పడిపోయారు. అదృష్టవశాత్తు ముళ్లకంపులు గీసుకొని ప్రాణాలతో బయట పడ్డారు. కొన్నేళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి కావడంతో వాటికి ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు పూర్తిగా దెబ్బతిని, వాహనాలు ఢీకొని పడిపోయాయి. వాటికి మరమ్మతులు చేపట్టేందుకు ఆర్అండ్‌బి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోకపోవడం దారుణం. రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రక్షణ గోడలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో వెళ్లే వాహనాలు బోల్తా పడే అవకాశం ఉంది. బ్రిడ్జిలకు ఇరువైపులా వంతెనలకు మరమ్మతులు చేపట్టి, ప్రమాదాలను అరికట్టాలని మండల ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

రక్షణ గోడ లేని వంతెన

శ్రీమఠంలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రా లయంలోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో భక్తుల కోలాహలం నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి, మంగళ హారతులిచ్చారు. బృందావన ప్రతిమను స్వర్ణపల్లకిలో ఉంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో ఊరేగించారు. భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆదేశించారు. శ్రీమఠం పరిపాలన కార్యాలయ సిబ్బంది వివిధ ప్రవేశ ద్వారాల గుండా దర్శనానికి అనుమతి ఇచ్చారు. పరిమళ ప్రసాద విక్రయం కేంద్రాల వద్ద, స్వామి వారి ప్రసాద వితరణ భవనం వద్ద భద్రతతో అవకాశం కల్పించారు.

ఆలయంలో ఉన్న భక్తులు

'ఎయిర్‌టెల్' మొరాయింపు

- 12 గంటల పాటు సిగ్నల్ కట్
- పక్కన ఉన్నా 'నాట్ కవరేజ్ ఏరియా'
- ఆందోళన చెందుతున్న వినియోగదారులు

ప్రజాశక్తి - హొళగుంద

ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు మొరాయించడంతో వినియోగదారులు ఇబ్బంది పడ్డారు. వారంలో రెండు, మూడు సార్లు ఉదయం నెట్‌వర్క్ పోతే సాయంత్రానికి కూడా సరి చేసే వారు లేరని వాపోతున్నారు. పక్కనే ఉన్నా 'నాట్ కవరేజ్ ఏరియా' అంటూ వినియోగదారులకు విసుగు తెప్పిస్తోంది. ఆదివారం ఉదయం ఎయిర్‌టెల్ సిబ్బందితో వినియోగదారులు గొడవకు దిగారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రోజూ ఎప్పుడు పడితే అప్పుడు నిశ్శబ్దమవ్వడం, వాట్సాప్, ఈ-మెయిల్‌లు ఓపెన్ కాకపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ప్రారంభించారు. బిఎస్ఎన్ఎల్, జియో ఇతర నెట్‌వర్క్‌లతో పోలిస్తే ఎక్కువ మంది వినియోగదారులు ప్రస్తుతం ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నారు.

బిఎస్ఎన్ఎల్‌కు మారిపోతాం

ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సంస్థ వారు తమను ఇబ్బందులకు గురి చేస్తే బిఎస్ఎన్ఎల్‌కు మారిపోతామని వినియోగదారులు పేర్కొంటున్నారు. ఎయిర్‌టెల్ సంస్థ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా డివిజన్, జిల్లాస్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసి నెట్‌వర్క్ ఎక్కడ డౌన్ అయినా వెంటనే పునరుద్ధరించేందుకు రూ.లక్షలు ఖర్చు చేస్తోంది. సిబ్బందికి నెలనెలా జీతాలు చెల్లిస్తోంది. సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వినియోగదారుల పెంపుపై శ్రద్ధ

ఎయిర్‌టెల్ సంస్థ వినియోగదారులను పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ నెట్‌వర్క్‌ను అందించడంలో లేదని వినియోగదారులు మండిపడుతున్నారు. నెలనెలా ప్రీ పెయిడ్, పోస్ట్ పెయిడ్ అని ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని, వినియోగదారులకు సేవలు అందించడంలో ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నారు. రెంటల్ చెల్లించడంలో ఒక్కరోజు ఆలస్యమైనా 'రీచార్జ్ చేసుకోండి' అంటూ చెబుతారు. ఇలా వారంలో రెండు, మూడు రోజులు నెట్‌వర్క్ పోతే ఆ రోజులకు సంబంధించిన చార్జీలను సంస్థ తిరిగి చెల్లిస్తుందా అని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

టెలికాం శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

వినియోగదారులను మోసం చేస్తున్న ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సంస్థపై ప్రభుత్వ టెలికాం శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరతున్నారు. వినియోగదారులు చెల్లిస్తున్న రీచార్జ్ పైకానికి తగ్గట్టుగా సేవలందించేలా చూడాలని పేర్కొంటున్నారు.

ఫ్రీక్వెన్సీ పెంచాలి

వినియోగానికి తగ్గ ఫ్రీక్వెన్సీ లేకపోవడంతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ తలనొప్పిగా మారిందని వినియోగదారులు పేర్కొంటున్నారు. గంటకోసారి నెట్‌వర్క్ స్ట్రక్ అవ్వడమే కాకుండా కాల్స్ అవుట్ గోయింగ్, ఇన్‌కమింగ్ లేక 10, 15 నిమిషాల పాటు పూర్తిగా నిశ్శబ్దమవుతోందని వాపోతున్నారు. ఎయిర్‌టెల్ యాజమాన్యం ఫ్రీక్వెన్సీని పెంచి సహకరించాలని కోరుతున్నారు.

ఎయిర్‌టెల్ సిబ్బందితో మాట్లాడుతున్న వినియోగదారులు

CERTIFICATES MISSING

Date
6/10/2024

Matam Kottur Basava Raj
S/o Late Matam Rudra muniswamy
H.No. 1/444 MIG Colony, Adoni Town
1) SSC Marks Memo vide Roll No 234141
2) Original Registered Pharmasist Certificate No.19873 date 26.05.1992 issued by Andhra pradesh Pnarmcy Council Hyderabad
3) Original Diploma in Pharmasist Certificate No.15436 (Provisional Certificate) issued by govt. of karnataka drugs control Department Boord on 13.09.2024 while he was proceeding to arts college road from his house he searched for the said cartificates in surroundings but in vain it is found please contact mobile no. 9440293225

Basavaraj Matam Kottur
Adoni
Cell No. 9440293225

మహారాజశ్రీ కర్నూలు 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
I.A NO. 430/2023 in M.V.O.P No. 447/2018

తెలుగు మధు. ...అర్జిదారు

వర్సెస్

A.P.S.R.T.C. Corporation Represented by Managing director com, Vice chairmain mushirabad, Hyderabad, owner of the A.P.S.R.T.C Bus bearing No. AP 21.Z-0112, Kurnool Depot II and others. ...రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు Section 5 Limitation act ప్రకారం నోటీసులు

షేక్ ఇబ్రహీం తండ్రి అబ్దుల్ రహిమాన్, డ్రైవర్ A.P.S.R.T.C Bus Bearing No. AP 21.Z-0112, గడ్డివీధి, కర్నూలు, కర్నూలు 2వ డిపో.

పై నెంబర్ M.V.O.P 21.04.2022 తేదిన డిఫాల్టు క్రింద తోసివేసిన M.V.O.P ని రెస్టోర్ చేస్తూ సదరు అర్జిని 62 రోజులు అలస్యంగా దాఖలు చేసినందుకు మన్నించమని కోరుతు అర్జిదాఖలు చేసినాడు. ఇందుపైన 2వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్న 15.10.2024 తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారంచి తీర్మానింపబడును.

(కోర్టు వారి ఉత్తర్వమేరకు)

జి.శ్రీనివాసులు,
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.
సెల్ : 9885211736

మహారాజశ్రీ కర్నూలు 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
I.A NO. 431/2023 in M.V.O.P No. 447/2018

తెలుగు మధు. ...అర్జిదారు

వర్సెస్

A.P.S.R.T.C. Corporation Represented by Managing director com, Vice chairmain mushirabad, Hyderabad, owner of the A.P.S.R.T.C Bus bearing No. AP 21.Z-0112, Kurnool Depot II and others. ...రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు Order 9 మరియు Rule 9 ప్రకారం నోటీసులు

షేక్ ఇబ్రహీం తండ్రి అబ్దుల్ రహిమాన్, డ్రైవర్ A.P.S.R.T.C Bus Bearing No. AP 21.Z-0112, గడ్డివీధి, కర్నూలు.

పై నెంబర్ M.V.O.P 21.04.2022 తేదిన డిఫాల్టు క్రింద కొట్టివేసిన M.V.O.P ని రెస్టోర్ వేసి తిరిగి ఫైల్లులోకి తీసుకోమని అర్జీదారు అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 2వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్న 15.10.2024 తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారంచి తీర్మానింపబడును.

(కోర్టు వారి ఉత్తర్వమేరకు)

జి. శ్రీనివాసులు,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.
సెల్ : 9885211736

మద్యం దుకాణాల దరఖాస్తుకు
9 వరకు గడువు

- ఎక్సైజ్ శాఖ సిఐ సైదుల్లా

ప్రజాశక్తి - ఆదోని

మద్యం దుకాణాల కోసం ఈనెల 9 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని, ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఎక్సైజ్ శాఖ సిఐ సైదుల్లా తెలిపారు. ఆదివారం ఆదోనిలోని వారి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కడప నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చానని తెలిపారు. ఆదోని, కౌతాళం పరిధి ఎక్సైజ్ శాఖలో సర్కిల్‌గా కొనసాగుతుందన్నారు. ఈ సర్కిల్ పరిధిలో 12 మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందన్నారు. ఆదోని పట్టణంలో 8, రూరల్ పరిధిలో 2, కౌతాళం పరిధిలో 2 దుకాణాల చొప్పున నోటిఫికేషన్ వచ్చిందని తెలిపారు. ఈనెల 9 సాయంత్రం 5 గంటల్లోపు ఆన్‌లైన్, మాన్యువల్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షల రుసుం, ఐడెంటిఫికేషన్స్ కోసం ఆధార్, పాన్, ఓటర్ కార్డు సమర్పించుకోవచ్చని తెలిపారు. ఈ నెల 10న దరఖాస్తుల స్క్రూట్ని ఉంటుందన్నారు. 11న కర్నూలులోని జడ్పి హాలులో కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతుల్లో దుకాణాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఆదోని సర్కిల్ పరిధిలోని దుకాణాలకు ఏడాదికి రూ.65 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏడాదిలో ఆరు విడతల్లో రూ.65 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం రూపకల్పన చేసిందని తెలిపారు. ఇప్పటివరకు దుకాణాలకు మంచి డిమాండ్ ఉందని, పోటీ పెరిగే అవకాశం ఉందని వివరించారు.

ఎక్సైజ్ ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

ఆదోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌కు ఎస్ఐగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. పెనుకొండ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చామన్నారు.

రోడ్లపైనే నీరు ఎన్నాళ్లు..?

ప్రజాశక్తి - ఆదోని

చిన్నపాటి వర్షం కురిసినా పట్టణంలోని రోడ్లన్నీ జలమయమై రాకపోకలకు అంత రాయం ఏర్పడుతోంది. ఈ దుస్థితి ఇంకెన్నాళ్లం టూ ఆదోని పుర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం గంటపాటు వర్షం కురవడంతో మున్సిపల్ మెయిన్ రోడ్డు, ఝాన్సీ లక్ష్మి భాయ్ కూరగాయల మార్కెట్, జైన్ మందిర్, ఆవదూడ వంక, మున్సిపల్ కార్యాలయ ఆవరణం జలమయమైంది. పగటిపూట వర్షం కురవడంతో సరిపోయిందని, రాత్రివేళ కురిసి ఉంటే ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు వెడల్పు చేస్తామని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తామని ఆదోనిలో పాలకులు చెబుతూనే ఉన్నారు. కార్యరూపం మాత్రం దాల్చడం లేదని అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

తూతూమంత్రంగా కాలువల్లో పూడిక తొలగింపు

పట్టణంలో ప్రతి ఆరు నెలలకోసారి మురుగు కాలువల్లో పూడిక తొలగింపు కోసం రూ.లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. తూతూమంత్రంగా పూడిక తీసి నిధులు చేతులు మారుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువలపైనే కట్టడాలు ఉండడం వల్ల చెత్తాచెదారం పేరుకుపోయి నీరు పారేందుకు కూడా అవకాశం లేని పరిస్థితి ఉంది. చిన్నపాటి వర్షం కురిసినా మున్సిపల్ రోడ్డులోని శ్రీనివాస భవన్ సర్కిల్‌లో మోకాళ్ల లోతు నీళ్లు నిలుస్తున్నాయి. మర్చంట్ క్లబ్ వద్ద ఉన్న కల్వర్టుల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో నీళ్లు వెళ్లలేక ఎదురు వస్తున్నాయని దుకాణదారులు పేర్కొంటున్నారు. ప్లాస్టిక్ నిషేధమని చెబుతున్నా రోజువారీగా టన్నులకొద్దీ వ్యర్థాలు వస్తున్నాయి. మున్సిపల్ అధికారులు డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని పురవాసులు కోరుతున్నారు.

కాలువలోని వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

సమావేశంలో మాట్లాడుతున్న నూర్ అహ్మద్

ఎమ్మెల్యే సార్..!
ఆదోనికి చెడ్డపేరు తేవద్దు

- ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

మీడియా వేదికగా చౌకబారు ప్రకటనలు చేస్తూ ఆదోనికి చెడ్డ పేరు తేవద్దని, ప్రాణభయం ఉంటే పోలీసు ఉన్నతాధికారులను కలిసి రక్షణ పొందాలని, ప్రాణహాని ఉందని మీడియాలో పేర్కొనడం వల్ల ఈ ప్రాంత వాసులను కించపరచడం అవుతుందని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఎమ్మెల్యే పార్థసారథికి హితవు పలికారు. ఆదివారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో సురక్షితంగా ఉంటారని, కూటమి గెలుపు కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరఫున హామీ ఇస్తున్నామని తెలిపారు. జాతీయస్థాయిలో పలుకుబడి ఉందని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే తనపై జరుగుతున్న కుట్రపై దర్యాప్తు వేయించుకోవాలని పేర్కొన్నారు. ఎవరి నుంచైనా ప్రాణభయం ఉంటే వారి పేర్లు వివరాలు ప్రభుత్వానికి తెలియజేసి వారిపై చర్యలు తీసుకునే విధంగా, రక్షణ పొందే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రాణభయం ఉంటే పోలీసులను కలవకుండా సోషల్ మీడియా ప్రతినిధిని కలవడం వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదని పేర్కొన్నారు. మాటిమాటికి తనకు ప్రాణహాని ఉందని చెప్పి ఆదోని పేరును చెడగొట్టవద్దని కోరారు. వసీం సాహెబ్, రామలింగ, నరేంద్ర యాదవ్ ఉన్నారు.

ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తాం

- మున్సిపల్ కమిషనర్ కృష్ణ

పరిస్థితిని తెలుసుకుంటున్న కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని కల్వర్టుల వద్ద చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తామని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి, రైతు బజార్, మర్చంట్ క్లబ్ ప్రాంతాల్లో నిలిచిన నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలువలపై కట్టడాలను తొలగిస్తామని, కల్వర్టుల వద్ద రోజు మారి రోజు వ్యర్థాలను తొలగించి అడ్డం లేకుండా చూస్తామని తెలిపారు. కాలువలపై ఉన్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని దుకాణదారులకు సూచించారు.

వడ్డే ఓబన్న వర్ధంతి

ప్రజాశక్తి - హొళగుంద

మండలంలోని వందవాగిలి గ్రామంలో వడ్డే ఓబన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వడ్డెర సంఘం మండల ఉపాధ్యక్షులు వడ్డే మారెన్న, నాయకులు వడ్డే హనుమంతు, వెంకటేష్, వీరేష్, తాయప్ప, మర్రిస్వామి, చిన్న వీరేష్, గోపాల్, కరిబీర పాల్గొన్నారు.

కొబ్బరి తురుము
అలంకరణలో లక్ష్మమ్మ అవ్వ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలో వెలసిన శ్రీమహాయోగి లక్ష్మమ్మ అవ్వ కొబ్బరి తురుము అలంకరణలో దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అవ్వ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్తలు రాచోటి రామయ్య, రాచోటి సుబ్బయ్యలు అవ్వను దర్శించుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆదోని జిల్లా సాధనే లక్ష్యం

- ఆదోని జిల్లా సాధన కమిటీ కన్వీనర్ కోదండ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని రెవెన్యూ డివిజన్ ప్రాంత అభివృద్ధికి ఐక్యంగా పోరాడి జిల్లా సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదామని కమిటీ కన్వీనర్ పి.కోదండ, గౌరవాధ్యక్షులు దస్తగిరి నాయుడు తెలిపారు. ఆదివారం పట్టణంలోని బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో ఆదోని జిల్లా సాధన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాయలసీమలో అత్యంత వెనుకబడిన ఆదోని రెవెన్యూ డివిజన్‌ను జిల్లాగా ప్రకటించి అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఆదోనిలో ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ప్రజాసంఘాల సహకారంతో గతంలో ఉద్యమించినందుకు గత ప్రభుత్వం ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (ఆడా)ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. నేటి వరకు ఆడా పాలకమండలి ఏర్పాటు చేయకపోవడం దారుణమని తెలిపారు. ఈ ప్రాంతంలో వలసల నివారణ, ఉపాధి కల్పన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆడాను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఆదోని మెడికల్ కళాశాల పనులను ప్రారంభించి, అతి త్వరలో తరగతులను ప్రారంభించాలని కోరారు. పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు కె.నాగరాజు, బీఎస్పీ నాయకులు రామలింగ, బంగారప్ప, డిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, బీసీ ఫెడరేషన్ నాయకులు షేక్షావలీ, బీసీ ప్రజావేదిక నాయకులు రామచంద్ర, ఆదోని జిల్లా సాధన కమిటీ నాయకులు అష్రాఫ్, పాండురంగ, కత్తి రవి, బొజ్జన్న ఉన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయ ఆన్‌లైన్ దరఖాస్తులకు
నేడు చివరి తేదీ

- ప్రిన్సిపల్ పద్మావతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

నవోదయ విద్యాలయ సమితి వారు 2025-26 విద్యా సంవత్సరానికి బనవాసి జవహర్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి సోమవారం (7న) చివరి తేదీ అని ప్రిన్సిపల్ పద్మావతి ఆదివారం తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన అభ్యర్థులు https://cbseitms.rcil.gov.in/nvs వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జనవరి 18, 2025న ఎంపిక పరీక్ష ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు https://cbseitms.rcil.gov.in/nvs వెబ్ సైట్‌ను సంప్రదించాలని కోరారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ALURU
IA NO. 737/2023, 738/2023, 739/ 2023
in
O.S.No 46 of 2007

Between:
K.M.Sharada Wife of Vishwanatha
D/o K.M.Nataraja, aged about 35 years,
R/o Basaveswara Nagar,
Ballari- Post, taluk and District. ...Plaintiffs
AND
K.M.Nataraj and others. ...Defendants

NOTICE TO THE LEGAL HEIRS OF THE ASHWATHAMMA DEFENDANT RESPONDANT No.3

Respondant No.3 (a)
Rajagopal Naidu husband of Smt. G.Aswathamma aged about 65 years, Father's name not known, R/O EX-employee of the Alur Practicing Advocate at Alur Court,

Respondant No.3 (b)
G.Sunil kumar S/o Late Smt. G.Aswathamma and Rajagopal Naidu,

Respondant No.3 (c)
G.Sudeer Babu S/o Late Smt. G.Aswathamma and Rajagopal Naidu, All are Majors, Resident of Kaminahal Village, Halaharvi Mandalam, Alur taluk, Kurnool District.,

Whereas, the above named Plaintiffs have fled suit against K.M.Gavisiddaih and others seeking declaration of the suit schedule property.

As Smt. G. Aswathamma wife of Rajagopal Naidu is expired the plaintiff Petitioners have filed this petition to bring the legal heirs of the Smt. G. Aswathamma on record.

You are all being the legal heirs of the Smt. G.Aswathamma are hereby directed to appear in the court either in person or by a pleader duly instructed on 26/11/2024 at about 10.30 A.M. in the forenoon before this honourable court to show cause against in the above three IA petitions, failing wherein the petitions will be heard and determined ex-parte.

Given under my hand and seal of this court on this 30th day of September 2024

(Jelle Hanumanthappa)
Advocate for the petitioner

By Order of this Court
Chief Ministerial Officer,
Principal Junior Civil judge
Court at Alur